# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 08 అక్టోబరు, 2024 | పేజీలు :6


## దుర్గామాతను దర్శించుకున్న ప్రభుత్వ విప్



**ప్రజాపక్షం/ఎండపలి:** దేవినవరాత్రుల సందర్భంగా ఎండపల్లి మండలం రాజరాం పల్లి లో నిర్వహిస్తున్న దుర్గా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, అర్చకులు ప్రభుత్వ విప్‌కు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శైలేందర్ రెడ్డి, సంఘ రమేష్, గాజుల విజయ్, పార్టీ శ్రేణులు, భక్తులు, మహిళా మణులు యువత పాల్గొన్నారు.

# ఫైర్ స్టేషన్ భవనానికి మోక్షమెప్పుడు?

చొప్పదండిలో ఎనిమిదేళ్లుగా నిలిచిపోయిన నిర్మాణం

మున్సిపల్ కార్యాలయంలో కొనసాగుతున్న వైనం

గత ప్రభుత్వ నిర్లక్ష్యం... పట్టించుకోని ఉన్నతాధికారులు

**ప్రజాపక్షం/చొప్పదండి:**చొప్పదండి లోని అగ్నిమాపక కేంద్రం (ఫైర్ స్టేషన్) నిర్మాణానికి మోక్షం కలగడం లేదు. 2017లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గానికొక ఫైర్ స్టేషన్ ఉండాలని నిర్ణయించింది. ఈ మేరకు అదే సంవత్సరం చొప్పదండికి రూ.28 లక్షల నిధులతో ఫైర్ స్టేషన్ నిర్మాణానికి మంజూరు చేసింది. అయితే అందుకు అనువైన స్థలం దొరకకపోవడంతో ఆ నిధులు వెనక్కి వెళ్లినట్లు సమాచారం. ఆ తర్వాత 2022లో రూ.28 లక్షల నిధులతో చొప్పదండి పట్టణంలోని నవోదయ పాఠశాల ఎదురుగా ఉన్న స్థలాన్ని



కేటాయించి ఫైర్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తదుపరి పనులు చేపట్టిన కాంట్రాక్టర్ రూ.28 లక్షల నిధులతో నాసిరకం పనులతో కేవలం షెడ్డు వరకే పనులు పూర్తి చేసి అర్ధాంతరంగా వదిలేసాడు. ఫైర్ స్టేషన్ వాహనం ఉంచేందుకు గాను రేకుల షెడ్డుతో పాటు మరో రెండు గదులను నిర్మించి వదిలేశారు. చేపట్టిన పనుల్లోనూ నాసిరకం పనులు చేపట్టినట్లు స్పష్టమవుతోంది. కిటికీలు, డోర్లు, వైరింగ్ సదుపాయాలేవీ కానరాలేదు. పూర్తిస్థాయిలో భవనం నిర్మాణం కాకపోవడంతో గత కొన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగానే ఉంది. దీంతో ఫైర్ స్టేషన్ సేవలన్నీ మున్సిపల్ కార్యాలయం కేంద్రంగానే నడుస్తున్నాయి. మున్సిపల్ కార్యాలయంలోని పై అంతస్తులో కార్యాలయ సేవలు కొనసాగుతుండగా ఫైర్‌స్టేషన్ వాహనం ఎండకు ఎండుతూ.. వానకు నానుతూ రోడ్డుపైనే నిలుపుతున్నారు. దీంతో వాహనం అనేకమార్లు మొరాయించిన సంధర్బాలూ లేకపోలేదు. చొప్పదండితో పాటు పక్కనే ఉన్న మండలాలైన ధర్మారం, జూలపల్లి, రామడుగులకు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగకరంగా ఉంటుంది. మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పెరగడంతో భవనం సరిపోవడం లేదని పాలకవర్గం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పై అంతస్తు నుంచి ఫైర్ స్టేషన్ కదలడం లేదు.



**గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే..**

గత బిఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యంతో రూ.28 లక్షలతో నిర్మించతలపెట్టిన ఫైర్ స్టేషన్ భవనం అర్ధాంతరంగా నిలిచిపోగా.. ప్రస్తుత ఉన్నతాధికారుల సైతం పట్టింపులేకుండా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తుండగా ఈ విషయంపై దృష్టి సారించాల్సిన అవసరముందంటున్నారు. మున్సిపల్ కార్యాలయంలోనే ఫైర్ స్టేషన్ కొనసాగుతుండడంతో అటు కార్యాలయ ఉద్యోగులు, సిబ్బందితో పాటు రోజువారీ వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు అసౌకర్యంగా ఉంటున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అర్ధాంతరంగా ఆగిపోయిన ఫైర్ స్టేషన్‌ను సరిపడా నిధులతో పూర్తిస్తాయిలో నిర్మాణం చేపట్టి అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

**శాశ్వత భవనాన్ని పూర్తి చేయాలి...**

**బత్తిని ప్రశాంత్, బిజెపి పట్టణ అధ్యక్షుడు:**

చొప్పదండిలో మున్సిపల్ కార్యాలయంలో తాత్కాలికంగా కొనసాగుతున్న ఫైర్ స్టేషన్ కార్యకలాపాలతో ప్రజలకు అసౌకర్యంగా మారింది. చొప్పదండిలో గత ఎనిమిదేళ్ల క్రితం అర్ధాంతరంగా ఆగిపోయిన ఫైర్‌స్టేషన్ నిర్మాణాన్ని పూర్తిచేసి శాశ్వత భవనానికి తరలించాలి.

**కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి;**

**బత్తుల లక్ష్మి నారాయణ, మాజీ ఎంపిటిసి, గుమ్లాపూర్**

చొప్పదండిలో ఫైర్ స్టేషన్ నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్‌పై తగిన చర్యలు తీసుకోవాలి. రూ.28 లక్షలతో నాసిరకం పనులు చేపట్టడమే కాకుండా అర్ధాంతరంగా పనులు ఆపేశారు. పూర్తిస్థాయి నిధులు మంజూరుచేసిఫైర్‌స్టేషన్‌కు శాశ్వతభవనం నిర్మించి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి.


# ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:**ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులను ఆమెస్వీకరించారు. విద్య, వైద్యం, వ్యవసాయి, పింఛన్లు, ధరణి, భూ సమస్యలు ,రెండు పడక గదుల ఇండ్లు వంటి సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తమ అర్జీలను సమర్పించారు.ప్రజావాణి కార్యక్ర మం అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజావాణి దరఖాస్తులను నిర్ణీత గడువుతోగా పరిష్కరించాలని ఆదేశించారు.శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, సిఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించా ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించినప్పుడు వాటికి సంబంధించిన వివరాలను క్లుప్తంగా రిమార్కుల విభాగంలో పొందుపరుచాలని ఆదేశించారు. దరఖాస్తుదారులకు పరిష్కారానికి సంబంధించిన వివరాలను అందజేయాలన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కల్టెకర్‌లు ఫైజాన్ అహ్మద్ ,కిషోర్ కుమార్,వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 4 వరద గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల



**ప్రజాపక్షం/నిజాంసాగర్:**ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల వరప్రదాయిని అయిన నిజాంసాగర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతం నుండి ప్రాజెక్టులోకి 18,700 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుందని నిజాంసాగర్ ప్రాజెక్టు ఏఈ శివప్రసాద్ సోమవారం సాయంత్రం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రాజెక్టు 4 వరద గేట్లు ఎత్తివేసి మాంజీరాలోకి 17000ల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ఆయన వెళ్ళడించారు. ప్రధాన పంట కాలువ ద్వారా 1400ల క్యూసెక్కుల నీరు వదులుతుండగా మొత్తం 18,400 క్యూసెక్కుల నీటిని విడుదుల చేస్తున్నట్లు వెళ్ళడించారు. నీటి ప్రవాహం కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు, పశువుల కాపర్లు నీటిలోకి దిగరాదని ఆయన సూచించారు.

# అంతర్జాతీయ సదస్సుకు గుంజీళ్ల మాస్టర్ ఎంపిక



ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :21,22 లలో హరిద్వార్‌లోని గురుకుల కంగ్రి విశ్వవిద్యాలయంలో యోగా శాస్త్ర శాఖ ఆధ్వర్యంలో యోగాతో కృత్రిమ మేధ ఏకీకరణ అంశంతో నిర్వహించబడుతున్న అంతర్జాతీయ సదస్సుకు గుంజీళ్ల మాస్టర్‌గా పేరొందిన రాష్ట్ర అవార్డు గ్రహీత అందె జీవన్‌రావు ఎంపికయ్యారు. ఈ అంతర్జాతీయ సదస్సులో 'సూపర్ బ్రెయిన్ యోగా ఉన్నతమైన మేధస్సు సమాజ క్షేమం కోసం కృత్రిమ మేధస్సు గరిష్ట ప్రయోజనం' అనే అంశంపై అందె జీవన్‌రావు తన పరిశోన పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సోమవారం రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి అందె జీవన్‌రావును అభినందించారు. ప్రొఫెసర్ లింబాద్రి సూపర్ బ్రెయిన్ యోగా పద్ధతిని ప్రయోజనాలను అందె జీవన్‌రావును అడిగి తెలుసుకున్నారు. తాను కూడా ప్రతిరోజు సూపర్‌బ్రెయిన్ యోగా చేయటానికి ప్రయత్నిస్తానన్నారు. ఉద్యోగ విరమణ చేసి 10 సంవత్సరాల తర్వాత కూడా సమాజానికి ఉపయోగపడే అంశాలపై పరిశోధనలు చేసి అంతర్జాతీయ సదస్సులో పరిశోధన పత్రాలు సమర్పించి ప్రసంగించడం అభినందనీయమని ప్రొఫెసర్ లింబాద్రి అన్నారు. తాను అంతర్జాతీయ సదస్సులలో సూపర్ బ్రెయిన్ యోగా అంశంతో పరిశోధనా పత్రాన్ని సమర్పించి ప్రసంగించడం ఇది మూడోసారని అందె జీవన్‌రావు తెలిపారు. గురుకుల కంద్రి విశ్వవిద్యాలయం నిర్వహించే అంతర్జాతీయ సదస్సులో తాను సూపర్‌బ్రెయిన్ యోగా అంశంపై సమర్పించే పరిశోధనా పత్రం ప్రతిని ప్రొఫెసర్ లింబాద్రికి అందజేసినట్లు తెలిపారు.

## పద్మశాలీ సంఘ ఎన్నికలు



ప్రజాపక్షం/నందిపేట్; నందిపేట్ పట్టణ పద్మశాలి సంఘ అధ్యక్షులుగా చందన్ గంగాధర్‌ను ఎన్నుకున్నారు. ఒకటి నుండి ఆరవ తర్పలు కలిసి ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా మండల పద్మశాలి సభ్యులు గంగాదర్‌కు అభినందనలు తెలిపారు.

## టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్‌గా ఎలిగేట్ రాజు

ప్రజాపక్షం/నందిపేట్;నందిపేట్ మండల మాజీ ఎంపిటిసి ఎలిగేట్ రాజును బిఎస్ఎన్ఎల్ సంస్త నిజామాబాద్ జిల్లా అడ్వైజర్ కమిటీ మెంబర్‌గా నియమిస్తున్నట్టు జనరల్ మేనేజర్ తెలిపారు. తనకు ఈ పదవి ఇప్పించిన నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, పల్లె గంగారెడ్డి, దినేస్ కులాచారి, బిజెపి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## ముగిసిన శిక్షణ..



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట: గత నాలుగైదు రోజులుగా గ్రామీణ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమం సోమవారంతో ముగిసింది.శిక్షణ కాలంలో మంచినీటి నాణ్యత పరీక్షలు,బోర్‌మోటర్స్‌పై నాణ్యతవిలువలు,మంచినీటి సరఫరాచ,పైప్‌లైన్,రిపేరు,కరెంట్ మోటర్లపై శిక్షణ కాలంలో వాటి వినియోగంపై శిక్షణ పూర్తి అయిందని ఆర్‌డబ్ల్యు,ఎస్ సహాయకులు అన్నారు.కార్యక్రమంలో మిషన్ భగీరథ, ఏఈ సంతోష్ వెంట ఉండగా మంచినీటి సహాయకులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.కార్యక్రమంలో వీర్నపల్లి,ఎల్లారెడ్డిపేట ఎంపీడీవో సత్యం,వీర్నపల్లి ఎంపీడీవో ఉన్నారు.

## కచ్చితమైన ప్రణాళికతో ముందుకు సాగుతా

### ఆసిఫాబాద్ లో ఎంఎల్‌సి అభ్యర్థి డాక్టర్ నరేందర్‌రెడ్డి విస్తృత ప్రచారం




ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనను గెలిపిస్తే తెలంగాణను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతానని పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి అల్ఫోర్స్ సంస్థల అధినేత వి నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆసిఫాబాద్ పట్టభద్రుల ఓటరు అవగాహ కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రంథాలయంతో పాటు బార్ అసోసియేష న్ ప్రతినిధులతోసమావేశమయ్యారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పట్టభద్రుల సమస్యల పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువతకు స్టడీ మెరిటియల్‌తో ఒక యాప్‌ను సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ యాప్‌ను 15 రోజుల్లో ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. తన ఎంఎల్‌సి పరిధిలోని 4 ఉమ్మడి జిల్లాలలో తన సొంత నిధులతో ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తానని వెల్లడించారు.ఆసిఫాబాద్‌లో 90 మంది టీచర్లు గెస్ట్ టీచర్లుగా పని చేస్తున్నారని వారికి కాంట్రాక్ట్ రెగ్యులర్ టీచర్‌లుగా గుర్తించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు.రాష్ట్రంలో మోడల్ స్కూల్, గురుకులంతో పాటు ఎయిడెడ్ పాఠశాలల్లో పేరుకున్న సమస్యలను పరిష్కరించేందుకు ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తున్నట్లు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న లైబ్రరీలను సెంట్రల్ లైబ్రరీగా మార్చి నిరుపేద విద్యార్థులకు అందుబాటులో తెస్తానని అన్నారు. ఈ సమావేశంలో ఆల్ ఫోర్స్ సంస్థల సిబ్బంది రామచందర్, శ్రీనివాస్‌పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక



ప్రజాపక్షం/చందుర్తి; మండల కేంద్రంలోని రైతు వేదిక భవనం లో బుధవారం ఏర్పాటు చేయనున్న విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను వేములవాడ సబ్ డివిజన్ పరిధి లోని చందుర్తి,వేములవాడ టౌన్,అర్బన్,రూరల్,కోనరావు పేట,బోయిన్ పల్లి,రుద్రంగి మండలాల విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని చందుర్తి సెస్ ఏ ఇ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.సిజిఆర్ఎఫ్ 2 నిజామాబాద్ ఛైర్ పర్సన్ నారాయణ ఆధ్వర్యం లో బుధవారం ఉదయం 10.30 నిమిషాల నుండి మధ్యాహ్నా 01.30 నిమిషాల వరకు ఇట్టి కార్యక్రమం నిర్వహించబడుతుందని ,విద్యుత్ వినియోగదారులు తమ సమస్యల పరిష్కారానికి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రెండు దశబ్దాల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



ప్రజాపక్షం/నర్సాపూర్ జి :నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2023 విద్యా సంవత్సరం లో గడిచిన రెండు దశబ్దాల క్రితం పదవితరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమను ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంలో పూర్వ విద్యార్థులంత ఉత్సహంగ పాల్గొని తమ తమఅనుభవాల్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యానేర్పిన గురువులను ఆహ్వానించి వారిని శాలవాలతో ఘనంగ సత్కరించారు.అనంతరం అందరూ ఒకేచోట చేరి ఆనాడు క్లాస్ రూంల్ జరిగిన చిలిపి చేష్టలు,అల్లరిచేసిన తీపి జ్ఞాపకాలను నెమరేసుకుంటూ కాసేపూ ఆనందగా గడిపారు.పూర్వ విద్యార్థులంతా కలిసి విందులో పాల్గొన్నారు.క్రమశిక్షణతో కూడినటువంటి విద్యా బుద్ధులు నేర్పిన గురువుల ఆశీస్సులను తీసుకొని ఈ కార్యక్రమంను ముగించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

## మైసమ్మ ఆలయంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు..



ప్రజాపక్షం/బైంసా :బైంసా పట్టణంలోని గట్టు మైసమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.ఉదయం 6.30 కి అభిషేకాలు 8.30 కు హారతి కార్యక్రమానికి వచ్చిన భక్తులు ఆలయ కమిటీ సభ్యులకు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.బాలాజీ సూత్రావే మాట్లాడుతూ సనాతన హిందు ధర్మరక్షణ కొరకు ప్రతి ఒక్కరు ధర్మం కోసం దేశం కోసం పని చేయాలని అందరూ ఒక్కటే సనాతన హిందూ ధర్మం గురించి ప్రతి ఇంట్లో భగవద్గీత పారాయణము పిల్లలకు చెప్పడం దేశం కోసం ధర్మం కోసం రక్షణ కోసం ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## మందుల దుకాణాన్ని ప్రారంభించిన కార్పొరేషన్ చైర్మన్



ప్రజాపక్షం/బాన్సువాడ:బాన్సువాడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన గణేష్ మెడికల్ దుకాణాన్ని సోమవారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన మందులను విక్రయించి వ్యాపార రంగంలో రాణించాలని నిర్వాహకునికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు, మాజీ డిసిసిబి ఛైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, పోచారం శంభురెడ్డి లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ జంగం గంగాధర్, సీనియర్ నాయకులు అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, నాయకులు గుడాల నాగేష్, హకీమ్, కుమ్మరి రాజుపాల్గొన్నారు.

## వైభవంగా అమ్మవారికి బోనాల సమర్పణ



ప్రజాపక్షం/మల్లాపూర్: దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం ఆయా గ్రామాలలో అమ్మవారికి మహిళలు పెద్ద ఎత్తున బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో దుర్గా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల నుండి దుర్గాదేవి ఆలయం వరకు మహిళలు బోనమెత్తుకుని ఊరేగింపు నిర్వహించి ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేసి అమ్మవారికి సమర్పించారు. ఈ వేడుకల్లో కోరుట్ల నియోజవకర్గం పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే రాఘవపేట గ్రామంలో దుర్గాదేవి ఆలయ మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల వి ద్యాసాగర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, భక్తులు దేవి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల మహోత్సవం

ప్రజాపక్షం/గొల్లపల్లి : దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వేదం పండితులు వేద మంత్రోచ్చరణం మధ్య ఉదయం నుండి రాత్రి వరకు వివిధ రకాల పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు. జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి స్థానిక మండల కేంద్రంలో నవదుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో కన్నుల పండువగా బోనాల మహోత్సవం నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో మంగళహారతులు, బోనాలతో తరలివచ్చి దుర్గా మాతకు నైవేద్యంగా సమర్పించారు. గ్రామ పురవీధుల గుండా డప్పు చప్పుళ్ల మంగళవాద్యాల మధ్య భవానీ స్వాములు భవానీ భక్తులు నామ స్మరణ మధ్య ఊరేగింపు శోభాయాత్ర కన్నుల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ నవ దుర్గా సేవా సమితి కమిటీ సభ్యులు, భక్తులు మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం



ప్రజాపక్షం/మాక్లూర్ ;మాక్లూర్ మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సాయినేని వెంకటేశ్వరరావు మార్కెట్ కమిటి డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం అనంతరం వారు మాట్లాడుతూ ఇంతటి అవకాశాన్ని కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఎల్లప్పుడు రైతులకు అందుబాటులో ఉంటూ తమ సమస్యలను పరిష్కరిస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రాజ్యంఅని రైతు కోసం అహర్నిశలు కష్టపడే ప్రభుత్వమని వారన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయినేని వెంకటేశ్వర్లు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేగ పోశెట్టి, భరత్, విఠల్, జేల్, మహేశ్; సంపత్‌రావుపాల్గొన్నారు.

# క్రీడల వల్ల ఉద్యోగుల్లో స్నేహ సంబంధాలు మెరుగు

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** మూడు రోజుల పాటు జరగనున్న క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొననున్న అధికారులు, సిబ్బంది. జిల్లాలోని రెండవ వార్షిక గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీలు సిరిసిల్ల మీని స్టేడియంలో సోమవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ హజరై శాంతికపోతాలను బెలూన్స్ ఎగురవేసిన అనంతరం పోలీస్ క్రీడాకారులు ఒలంపిక్ కాగడ చేతబూని తీసుకుని పరేడ్ గ్రౌండ్ చుట్టు పరుగెత్తి క్రీడా జ్యోతి వెలిగించిన అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించి, లాంఛనంగా ప్రారంభించారు. అధికారులు, సిబ్బందితో కలిసి షటిల్, కబడ్డీ, వాలీబాల్ ఆడి అందరిని ఉత్సాహపరిచి, ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు శాంత్రి భద్రతల పరిరక్షణలో నిత్యం బిజిగా ఉన్నప్పటికి సిబ్బంది క్రీడల్లో పాల్గొనడం వారిలో నూతనోత్సహాన్ని నింపుతుందనే ఉద్దేశ్యంలో జిల్లాలో రెండవ సారిస్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ మీట్‌లో పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొనాలని ఆటట్లో గెలుపు ఓటములు




సహజమని గెలుపు ఓటముల కంటే టీమ్ స్పిరిట్ గొప్పదన్నారు. అధికారులకు సిబ్బంది ప్రతి ఒక్కరికి డ్యూటీ, ఫ్యామిలీ, ఒత్తిడి ఉంటుందని, క్రీడలు ఆడటం వలన మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృడత్వంతో పాటుగా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. పోలీస్ విభాగంలో విధి నిర్వహణలో క్రీడలు యోగా అనేవి ఎంతో అవసరమైనవని, మనం అందరం క్రీడలు, యోగా నిత్యాజీవితంలో అలవాటుగా మార్చుకోవాలని, విధినిర్వహణలో భాగంగా మనం ఎంతో కఠినమైన పరిస్థితి ఎదుర్కొనవల్సి వస్తుందని శారీరకంగా ధృడంగా ఉండటానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ పోటీలు మూడు రోజుల పాటు డిఏఆర్ హంటర్, సిరిసిల్ల స్ట్రైకర్స్ వేములవాడ విక్టర్స్, వేములవాడ రుద్రస్, సిరిసిల్ల సోల్జర్స్, డిఏఆర్ రేంజర్స్, జట్ల మధ్య క్రికెట్ షటిల్ బ్యాడ్మెంటన్, వాలీ బాల్ బాస్కెట్ బాల్, కబడ్డీ, టగ్ ఆఫ్ వార్, హైజంప్, లాంగ్ జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో, జావెలిన్ త్రో, అథ్లెటిక్స్ క్రీడలుజరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పి శేషాద్రిని రెడ్డి, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐలు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీర ప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఆర్ఐ మదుకర్, మధుకర్, రమేష్, ఎస్సైలు వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గామాత మంటపం వద్ద 'మహాఅన్నదానం'

**ప్రజాపక్షం/మోర్తాడ్:**మోర్తాడ్ మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత మండపం వద్ద సోమవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా వేద పండితులు పూజ కార్యక్రమం నిర్వహించి గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని పిల్లాపాపలు పాడి పశువులు ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని దుర్గామాతను కోరారు. అనంతరం కుంకుమ పూజ నిర్వహించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొని తమను ఎల్లవేళలా కాపాడుతూ సుఖ సంతోషాలతో జీవించేలా దీవించాలని కోరుతూ వారి వారి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు, ఏవైఏ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతకు బోనాలు సమర్పణ



**ప్రజాపక్షం/చందురి:**చందుర్తి మండల కేంద్రంలో గచ్చుబావి సమీపంలో లయన్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత కి ఆదివారం గ్రామస్తులు బోనాలు సమర్పించారు.గ్రామస్తులు ఇంటికొక బోనం వండి డప్పు చప్పుల్లు,శివ సత్తుల పూనకాలు,బైండ్ల పూజరుల ఆట పాటలతో గ్రామంలోని ప్రధాన వీధుల వెంట ఊరేగింపుగా మండపానికి చేరుకొని అమ్మవారికి బోనాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీప్రజాప్రతినిధులు,గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



**ప్రజాపక్షం/ గొల్లపల్లి :** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండల కేంద్రంలో సోమవారం రెడ్డి సంఘ భవనంలో గొల్లపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ ముస్కు కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కంటి ఆసుపత్రి రేకుర్తి కరీంనగర్ వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ ఆర్సీ లయన్ రాజేందర్ సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లబ్ చైర్మన్ లయన్ ముస్కు కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించిన శిబిరానికి వివిధ గ్రామాల నుండి వచ్చిన 150 మంది తమ పేరును నమోదు చేసుకుని బి.పి. షుగర్ కంటి పరీక్షలు చేయించుకున్న అనంతరం 70 మంది కంటి ఆపరేషన్ కోసం అర్హత సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. నిబంధన ప్రకారం సోమవారం 35 మందిని కంటి ఆపరేషన్ కోసం రేకుర్తి కంటి ఆసుపత్రికి, రేకుర్తి బస్సు ద్వారా పంపనున్నట్లు వివరించారు. మిగతా 35 మందికి మరో తేదిని నిర్ణయిస్తామని చెప్పడం జరిగింది. నేత్ర చికిత్స కోసం వెళ్లే వారికి ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కంటి ఆపరేషన్, ఉచిత బోజనం వారి వెంట వెళ్లే సహాయక వ్యక్తులకు కూడా ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత భోజనం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సతీష్, ఆర్సీ లయన్ రాజేందర్, గొల్లపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ ముస్కు కరుణాకర్ రెడ్డి, కార్యదర్శి సాయిని నరహరి, కోశాధికారి శాతల సత్యనారాయణ, మహంకాళి చంద్రశేఖర్, బొల్లం రమేష్, చాడ వెంకట రమణ, అశోక్ రావు, బలభక్తుల కిషన్, సురేష్, తాడూరి సత్యనారాయణ, లయన్స్ క్లబ్ సభ్యులు, స్థానిక నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఓమయ్య



**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్:**జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సోమవారం స్వీకారం చేసిన ముప్ప గంగారెడ్డికి పాలకవర్గానికి ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య వ్యవసాయ మార్కెట్ యార్డు హమాలీ, ఇతర కార్మికుల పక్షాన వారికి శుభాకాంక్షలు తెలిపి పూలమాలలు, శాలువతో సత్కరించామన్నారు. శ్రద్ధానంద్ గంజ్‌లో మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ముప్ప గంగారెడ్డి ప్రమాణ స్వీకారం సందర్భంగా పాల్గొని మాట్లాడారు. ముప్ప గంగారెడ్డి నాయకత్వంలో మార్కెట్ యార్డుకు పూర్వ వైభవం రావలని ఆకాంక్షిస్తున్నామన్నారు. రైతులకు గిట్టుబాటు ధరతో పాటు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ముప్ప గంగారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో హమాలీ యూనియన్ అధ్యక్షులు పరశురాం, కార్యదర్శి శ్రీహరి, కోశాధికారి నరేష్‌లతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## క్రీడా దుస్తులు పంపిణీ



**ప్రజాపక్షం/చందుర్తి :** సిపిఎల్ సీజన్ 2 ఆడుతున్న క్రీడాకారులకు బిజేపి జిల్లా ఉపాధ్యాక్షులు సిరికొండ శ్రీనివాస్ సోమవారం క్రీడా దుస్తులు అందజేశారు.ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటు భవిశ్యత్తు పై దృష్టి సారించాలన్నారు.ఆటలతో శారీరక ధృఢత్వం తో పాటు మానసికోల్లాసం కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## 'గోపా' రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డాక్టర్ మారయ్యగౌడ్



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నిజామాబాద్‌కు చెందిన ప్రముఖ విద్యావేత్త డాక్టర్ ఎం.మారయ్యగౌడ్ నియమితులయ్యారు. రాష్ట్ర గౌడ్ ఆఫీషియల్స్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌లోని నీర కేఫ్‌లో రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో జరగగా సమావేవంలో గోపా జిల్లా అధ్యక్షులు పని చేస్తున్న ఎస్సెస్సార్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ మారయ్య గౌడ్‌ను రాష్ట్ర కార్యవర్గంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియామకం చేశారు. మారయ్య గౌడ్ జిల్లా గోపా సంఘంను బలోపేతం చేయడానికి వివేష సేవలందించిన విషయాన్ని రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో గుర్తు చేసి ఉపాధ్యక్షునిగా నియమించారు. మారయ్యగౌడ్‌ను రాష్ట్ర ఉపాధ్యక్షులు నియామకం పట్ల జిల్లాలోని గౌడ్ ఆఫీషియల్స్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సభ్యులు గౌడ యువజన సంఘం హర్షం వ్యక్తం చేశారు.

## మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడి ఎన్నిక



**ప్రజాపక్షం/బుగ్గారం :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో సోమవారం రోజు ముత్యాలపోచమ్మ నల్లపోచమ్మ ఫం క్షన్ హాల్‌లో జరిగిన మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా జాబు పోచన్న భారీ మెజార్టీతో గెలుపొందారు. జగిత్యాల జిల్లా ము న్నూరు కాపు సంఘం కార్యదర్శి జక్కుల లింగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికలలో ముగ్గురు అభ్యర్థులు పోటీ చేయగా, జాబు పోచన్న భారీ మెజార్టీతో గెలుపొందడం జరిగింది.మండల కేంద్రంలోని ఆరు మున్నూరు కాపు సంఘాల నాయకులు ఓటింగ్‌లోపాల్గొన్నారు.తదనంతరంమున్నూరుకాపు సంఘం జిల్లాకార్యదర్శి జక్కుల లింగారెడ్డి అ ధ్యక్షుడిగా ఎన్నికైన జాబు పోచన్నను సన్మానించారు.

## అన్నదాన కార్యక్రమాల్లో జువ్వాడి



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:**జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని యామాపూర్ వేములకుర్తి గ్రామాలలోని దుర్గాదేవి మండపాల వద్ద సోమవారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు పాల్గొన్నారు. మండపాలలోని దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేములకుర్తి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త వెంకటాద్రి భార్య ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురి కాగా నర్సింగరావు వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దూదిగాం గంగాధర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు క్యాతం తిరుపతి, ప్యాక్స్ చైర్మన్‌లు అంకతి రాజన్న, బాస శ్రావణ్, గడ్డం శంకర్ రెడ్డి, దామెర శ్రీను, కాస సంజీవ్, రాగుల గణేష్, గడ్డం శేఖర్ రెడ్డి, బండి రాజేష్, రెబ్బటి రాజశేఖర్ యాదవ్, కట్ట మనోజ్, నేరేళ్ల దేవేందర్, శ్రీనివాస్ రావు, జనార్ధన్, గంగా రెడ్డి, దశరథం, గంగాధర్, రామానుజం, లింబాద్రి, నాయకులు పాల్గొన్నారు.

## పాముకాటుకు గురైన పాపకు ప్రణవ్ పరామర్శ

**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**ఇల్లందకుంట మండల పరిధిలోని వాగొడ్డు రామన్నపల్లి గ్రామానికి చెందిన కారింగుల స్వప్న రాజేందర్‌ల కుమార్తె శివాన్వి (7)ని ఇటీవల పాము కాటుకు గురయ్యింది. హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ వారి నివాసానికి వెళ్లి సోమవారం పరామర్శించారు. కార్యక్రమంలో గ్రామ, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రైతులు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/పిట్లం:**పిట్లం మండల పరిధిలోని రైతులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్తుశాఖ అధికారులు అన్నదాతలను అప్రమత్తం చేశారు. గత కొన్ని నెలల క్రీతం పిట్లం మండలంలో జరిగిన వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ల చోరీ ఘటనలను గుర్తు చేస్తూ పిట్లం మండలంలో తిరిగి ట్రాన్స్‌ఫార్మర్ దొంగలు సంచరిస్తున్నట్లు వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం రాత్రి మండలంలోని అన్నారం గేటు వద్ద రెండు ట్రాన్స్‌ఫార్మర్ల చోరికి పాల్పడ్డారని, మండలంలోని వ్యవసాయ రైతులు తమ తమ పంటపొలాల పరిధిలో వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్లను ఎప్పటికప్పుడు పర్యావేక్షించాలని, రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానస్పదంగా ఎవరైనా వ్యక్తులు కనబడితే వెంటనే పోలీసులకు లేదా విద్యుత్తు శాఖ అధికారులకు సమాచారం అందించాలని వారు కోరారు.

# సరికొత్త ఫీచర్లతో ఎల్ఐసి పాలసీలు పునః ప్రారంభం

## ఆవిష్కరించిన ఎల్ఐసి సీనియర్ అధికారులు




**ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్:**బీమా నియంత్రణ ప్రాధికార సంస్థ ఐఆర్‌డిఏఐ ఆదేశాల అనుసారంగా ఈ నెల 1 నుంచి పాలసీదారులకు మరింత సౌకర్యవంతమైన ఫీచర్లతో సరికొత్త పాలసీలు ప్రారంభించే దిశగా భారతీయ జీవిత బీమా సంస్థ తమ పాలసీలను సరికొత్తగా ఆవిష్కరించిందని ఎల్ఐసి సీనియర్ అధికారులు తెలిపారు. ఈ మేరకు స్థానిక ఎల్ఐసిడి డివిజనల్ కార్యాలయంలో సీనియర్ డివిజనల్ మేనేజర్ ఎస్‌వి ప్రసాద్‌రావు, రీజినల్ మేనేజర్ బ్యాంకు అష్యూరెన్స్‌రాజీవ్ బిశ్వాస్, రీజినల్ మేనేజర్ లీగల్ శరవనన్‌లతో కలిసి ఎల్ఐసి పాలసీలను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ భారతదేశంలో బీమా అంటే ఎల్ఐసి, ఎల్ఐసి అంటే రక్షణ అని ప్రజల్లో ఒక నమ్మకం నాటుకు పోయిందని, 68 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో పాలసీదారులకు మరింత మెరుగైన సేవలు సౌకర్యాలు అందించేలా ఎల్ఐసి తమ పాలసీలను సరికొత్త ఫీచర్లతో సోమవారం ప్రారంభించిందని, వీటిని ప్రజలు మరింతగా ఆదరించాలని కోరారు. ఇదివరట్లా కాకుండా ఇప్పుడు కేవలం ఒక సంవత్సరం ప్రీమియం కట్టిన తర్వాత పాలసీని ఎలాంటి నష్టం లేకుండా సరెండర్ చేసుకోవచ్చని , ఇది ఎంతో మేలైన ఫీచర్ అని ఆయన తెలియజేశారు. ఈ సంధర్బంగా బ్యాంకు అష్యూరెన్స్ రీజినల్ మేనేజర్ మాట్లాడుతూ కరీంనగర్ డివిజన్ పోయిన సంవత్సరం మాదిరిగా ఈ యేడాది వ్యాపారంలో మంచి ప్రగతిని సాధించిందని, అందుకు బాద్యులైన అందరినీ అభినందించారు. లీగల్ రీజనల్ మేనేజర్ మాట్లాడుతూ ఎన్ని పోటీ సంస్థలు ఉన్నప్పటికీ ఎల్ఐసి ఇచ్చే నమ్మకమైన సేవాక్లెయిమ్‌ల పరిష్కారంలో ఎవరూ సాటి రారని, అందుకే ప్రపంచలోనే నెంబర్ వన్ సంస్థగా ఎదిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ ఎంఆర్‌కె శ్రీనివాస్, సేల్స్ మేనేజర్ రాజేష్ ఖన్నా, డివిజనల్ మేనేజర్ నారాయణరావు, రఘు, ప్రొడక్ట్ మేనేజర్ పాండురంగారావు, అధికారులు,సిబ్బందిపాల్గొన్నారు.

## దొంగ సొత్తు రికవరీ చేసిన పోలీసులు

**ప్రజాపక్షం/కామారెడ్డిప్రతినిధి:**సంగమేశ్వర్ గ్రామానికి చెందిన గంప రాజేంధర్ తండ్రి సత్యయ్య తల్లితండ్రులు ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌కు వెళ్ళి తిరిగి వచ్చి చూసే సరికి ఇంటికి కన్నం వేసి తాళం పగులగొట్టి ఇంట్లో గల కిరాణాషాప్ లోని డబ్బులు, పూజ గదిలోని చిల్లర నాణేలు మొత్తం 22,300ల రూపాయలు దొంగతనానికి గురయ్యాయని పోలీసులు తెలిపారు. బాధితులత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సత్వర విచారణ చేపట్టారు. దొంగతనానికి పాల్పడిన గరుగుల భరత్, స్వామి, కొండయ్యల రాజవ్వ(రజిత), ముత్యంపేట వాసులుగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. వారిని పట్టుకుని వారి నుండి దొంగ సొత్తు రికవరి చేసి వారిని రిమాండ్‌కు పంపించినట్లు పోలీసులు తెలిపారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంఎల్‌ఏ



**ప్రజాపక్షం/శంకరపట్నం:**మండల కేంద్రంలోని కేశవపట్నం రైతు వేదికలో సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 50 మంది లబ్దిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య, నాయకులు నాంపల్లి తిరుపతి, తదితరులున్నారు.

## పంటపొలాలను పరిశీలించిన ఎడిఎ



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**ఇల్లందకుంట మండలంలోని గ్రామంలో క్షేత్ర సందర్శనలో బాగంగా ఏడిఏ సునీత రైతుల పంట పొలాలను సోమవారం పరిశీలించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ పంటలో ముఖ్యంగా ఇప్పుడు బ్యాక్టీరియా అగ్గి తెగులును గమనించినట్లు వారు తెలిపారు. అగ్గి తెగులు నివారణకు రైతులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సంపత్, గ్రామ కో ఆర్డినేటర్ యామ శ్రీనివాస్‌తో పాటు రైతులు పాల్గొన్నారు.

## భక్తాంజనేయ స్వామి ఆలయంలో మకర తోరణం బహూకరణ

### ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ నేత ప్రణవ్

**ప్రజాపక్షం/జమ్మికుంట:**హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ యేడాది వర్షాలు సమృద్ధిగా కురవడంతో రైతుల పంటలు సమృద్ధిగా పండాలని అంజన్నను కోరుకున్నట్లు హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్ అన్నారు. సోమవారం జమ్మికుంట మండల పరిధిలోని నాగారం గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి మరకతోరణాన్ని బహుకరించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నికల సమయంలో ఇక్కడికి వచ్చానని, తాను అంజన్న భక్తుడినేనని తెలిపారు. ఎంతో మహిమాన్వితమైన ఈ ఆలయానికి మరల రావడం సంతోషాన్ని కలిగించిందన్నారు. రాబోయే రోజుల్లో ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. నాగారం నుంచి ఎల్లంపల్లి వెళ్లే మట్టిరోడ్డు పూర్తిగా పాడయ్యిందని, ఈ దారి పూర్తయితే తమ ప్రాంతానికి రహదారి సమస్యలు తప్పినట్లుగా అవుతాయని, దీన్ని దృష్టిలో ఉంచుకుని రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించాల్సిందిగా గ్రామ ప్రజలు కోరగా సానుకూలంగా స్పందించిన ప్రణవ్ త్వరలోనే సంబంధిత మంత్రితో మాట్లాడి రహదారి నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. గతంలో చెప్పినట్లుగా హుజురాబాద్ ప్రజల అభివృద్ధి బాధ్యత తనదేనని, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని గడపగడపకు అందించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

## ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కో కన్వీనర్‌గా అన్నం ప్రవీణ్



**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యువజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్‌గా ఇల్లందకుంట మండలానికి చెందిన అన్నం ప్రవీణ్‌ను నియామకం చేసినట్లు ఫోరం రాష్ట్ర వ్యవస్థాపకుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ తెలిపారు. ఈ సంధర్బంగా అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్క ఉద్యమ సహచరులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం బలోపేతానికి కృషి చేస్తూను ఉద్యమ యువకులందరినీ టియుఎఫ్‌లో భాగస్వామ్యం చేసేందుకు శ్రమిస్తానని తెలిపారు. అమరవీరుల త్యాగాల పునాదులపై అధికారం చేపట్టిన కేసిఆర్ ప్రభుత్వం ఉద్యమకారులను నష్టపరిచి నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించడానికి నిత్యం కృషి చేస్తానని ప్రవీణ్ తెలిపారు.

## న్యాయం చేయాలని ఎస్పికి ఫిర్యాదు

**ప్రజాపక్షం /ఇబ్రహీంపట్నం:**జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన సున్నపు రవి గత కొద్ది నెలల క్రితం తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రవి ఆత్మహత్య చేసుకోవడానికి ఇదే గ్రామానికి చెందిన రెబ్బటి చిన్న రాజేందర్, కనుక జగన్, చెప్పుల శ్రీను, బంటు గణేష్‌లం అయిన మేమే కారణమని, మా పైన రవి కుటుంబ సభ్యులు తప్పుడు కేసులు పెట్టారని, తమకు న్యాయం చేయాలని సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీని కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సున్నపు రవి ఆత్మహత్య చేసుకోవడానికి తమకు ఎలాంటి సంబంధం లేదని రవిని హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించి ఆ నేరాన్ని మా నలుగురిపై మోపడంతో రిమాండ్ ఖైదీగా 40 రోజుల శిక్ష అనుభవించామన్నారు. రవి మృతిపై తగు విచారణ జరిపించి రవి హత్యకు కారకులైన వారిని శిక్షించి తమకు న్యాయం చేయాలని ఎస్పీకి ఇచ్చిన వినతి పత్రంలో రెబ్బటి చిన్న రాజేందర్, కనుక జగన్, చెప్పుల శ్రీనివాస్, బంటు గణేష్‌లు పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో దంపతులకు గాయాలు



**ప్రజాపక్షం/శంకరపట్నం:**మండల పరిధిలోని తాడికల్ గ్రామ శివారులో సోమవారం రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్ర గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన జగన్, అరుణ దంపతులిద్దరూ టివిఎస్ ఎక్సెల్‌పై కేశవపట్నంలోని వారసంకు తమ అవసరాల నిమిత్తం వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా తాడికల్ శివారులో ప్రమాదం చోటు చేసుకుంది. మోపెడును జగన్ నడుపుతుండగా వెనుక కూర్చున్నబార్యఅరుణచీరకొంగువెనుక చక్రంలో చుట్టుకుంది. దీంతో ఇద్దరు బండిపై నుంచి పడిపోయారు. తీవ్ర గాయాలైన వీరినిస్థానికులు ఆటోలో ఆస్పత్రికి తరలించా రు.

## దేవీ నవరాత్రులలో భాగంగా చండీ హోమం




**ప్రజాపక్షం/ఇల్లందకుంట:**ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సంధర్బంగా 5వ రోజున మహా చండీదేవి అవతారంలో దర్శనం ఇవ్వగా భక్తులు చండీ హోమాన్ని నిర్వహించారు. అర్చకులు వేదమంత్రోచ్చారణలతో ఆలయ ప్రాంగణమంతా మారుమ్రోగింది. ప్రజలంతా ఆయురారోగ్యాలతో పాడి పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని హోమం నిర్వహించారు. కార్యక్రమంలో వంతడుపుల రజిత శ్రీనివాస్, తిప్పారపు నాగమణి వీరన్న, వంతడుపుల కవిత రాములు, ఇంగిల జ్యోతి రామారావు, తిప్పరబోయిన శారద మొగిలి, ఇంగిలె భారతి రమేష్, మేకల పూలమ్మ సంపత్, తదితరులు హోమంపై కూర్చొని పూజలు నిర్వహించారు. అనంతరం మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.

## అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత

**ప్రజాపక్షం/చొప్పదండి:**లబ్దిదారుల నుంచి పిడిఎస్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి నిల్వ చేయగా సోమవారం అట్టి బియ్యాన్ని మంచిర్యాలకు తరలిస్తుండగా కరీంనగర్ టాస్క్ ఫోర్స్ పోలీసులు గుర్తించి చాకచక్యంగా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు 40 క్వింటాళ్ల రేషన్ బియ్యంతో పాటు బొలేరో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. మరో వ్యక్తి పబ్బ శ్రీనివాస్ ఇంట్లో బియ్యం నిల్వ ఉందన్న సమాచారంతో తనిఖీలు నిర్వహించగా అక్రమంగా నిల్వ ఉంచిన 10 క్వింటాళ్ల బియ్యంతో పాటు ముందుగా పట్టుకున్న 40 క్వింటాళ్ల వాహనాన్ని అదుపులోకి తీసుకుని చొప్పదండి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తున్న బొల్లం జగదీష్, పబ్బా శ్రీనివాస్, ఎలిగేటి నాగరాజులతో పాటు వాహన డ్రైవర్ దాసరి నవీన్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## ఆర్‌టిసి కండక్టర్ కుటుంబాన్ని పరామర్శించిన వెంకటస్వామి



**ప్రజాపక్షం/చిగురుమామిడి:**గుండెపోటుతో ఆదివారం మృతి చెందిన ఆర్టీసీ కండక్టర్ రాకం లింగమూర్తి బార్య అంజవ్వ, కుమారుడు సంపత్ మూర్తి, కుమార్తె జమునను సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి పరామర్శించి ఓదార్చారు. ఈ సంధర్బంగా వెంకటస్వామి మాట్లాడుతూ లింగమూర్తి కుటుంబం మొదటి నుంచి సిపిఐ పార్టీలో పని చేస్తుందని, ఉద్యోగరీత్యా ఆర్టీసీ కండక్టర్‌గా పనిచేస్తున్నప్పటికీ వారి బార్య, పిల్లలు సిపిఐ సభ్యులుగా ఉండి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారన్నారు. లింగమూరతి ప్రజల కోసం పనిచేయాలనే సంకల్పంతో గతంలో సిపిఐ మద్దతుతో సర్పంచ్‌గా పోటీ చేశారని గుర్తు చేశారు. ఉద్యోగరీత్యా కండక్టర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారని, అలాంటి మంచి వ్యక్తి అకాల మరణం వారి కుటుంబానికి , సిపిఐకి తీరని లోటు అని, పార్టీ వైపున వారి కుటుంబానికి అన్ని విధాల సహాయ, సహకారాలు అందిస్తూ వారికి అండగా ఉంటామని వెంకటస్వామి తెలిపారు. పరామర్శించిన వారిలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సబ్యులు సదాశివ, నాయకులు బొలుమల్ల రాజయ్య, లక్ష్మి తదితరులున్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ




ప్రజాపక్షం/ముత్తారం : మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సాద కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు సాద స్వామి నానమ్మ సాధ రాజమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని అలాగే కాంగ్రెస్ సీనియర్ నాయకులు చొప్పరి రాజాలు కుమారుడి కాలు ఆపరేషన్ జరగగా వారి కుటుంబాన్ని, శ్రీరాంపూర్ కాంగ్రెస్ పార్టీ మాజీ యూత్ అధ్యక్షులు చొప్పరి సదయ్య భార్యకు ఇటీవల కాలు శస్త్ర చికిత్స జరగగా వారిని కూడా పరామర్శించిన ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మూగ రవీందర్,ఆకోజ్ అశోక్,తుమ్మల సదయ్య, తోడేటి శశి కుమార్,కుక్కల మల్లేష్, దామ మదన్,యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు వీరగోని అంజి,యూత్ నాయకులు సాద స్వామి, కంచం సంతోష్,నీరటి అంజి, సాద దేవేందర్,చొప్పరి గణేష్, చొప్పరి రాజు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి అవార్డులు అందుకున్న కళాకారులు

ప్రజాపక్షం/ముత్తారం : ఈ నెల ఆరవ తేదీన గోదావరిఖనిలో నిర్వహించిన విజయదశమి అవార్డ్స్ 2024 సంవత్సరం తెలంగాణ రాష్ట్ర స్థాయి పోటీలను దేవా కళాబృందం వారి ఆధ్వర్యంలో నిర్వహించగా పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన దుబాసి శ్రీనివాస్, గోస్కుల రమేష్, తుంగాని దిలీప్ ఈ పోటీలలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్ర స్థాయి విజయ దశమి అవార్డ్స్ లను అందుకున్నారు. దేవా కళా బృందం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన దుబ్బాసి శ్రీనివాస్ ఉత్తమ గాయకుడిగా అవార్డు, తుంగాని దిలీప్ డ్యాన్స్ పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి అవార్డును కళాకారుడు గోస్కుల రమేష్ పాటల కాంపిటీషన్ లో అవార్డును తెలంగాణ రాష్ట్ర స్థాయి విజయదశమి అవార్డ్స్ 2024 బీట్ బీట్ డ్యాన్స్ అకాడమీ వారి చేతుల మీదుగా అందించారు.ఈ సందర్భంగా అవార్డులను అందుకున్న అడవి శ్రీరాంపూర్ కళాకారులను పలువురు అభినందించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



ప్రజాపక్షం/నర్సాపూర్ జి : నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2023 విద్యా సంవత్సరం లో గడిచిన రెండు దశబ్దాల క్రితం పదవితరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంలో పూర్వ విద్యార్థులంత ఉత్సహంగ పాల్గొని తమ తమఅనుభవాల్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆతిథులుగా విద్యానేర్పిన గురువులను ఆహ్వానించి వారిని శాలవాలతో ఘనంగ సత్కరించారు.క్రమశిక్షణతో కూడినటువంటి విద్యా బుద్ధులు నేర్పిన గురువుల ఆశీస్సులను తీసుకొని ఈ కార్యక్రమంను ముగించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలోనే సాధారణ కాన్పులు



ప్రజాపక్షం/ముత్తారం : ప్రభుత్వ ఆసుపత్రిలోనే మహిళలకు సురక్షితమైన సాధారణ కాన్పులు జరుగుతాయని ముత్తారం ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు అన్నారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ విలేకరులతో మాట్లాడుతూ సాధారణ కాన్పులు ఈ సంవత్సరం గర్భిణి స్త్రీలకు గర్భం దాల్చినప్పటి నుండి డెలివరీ అయ్యేంతవరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు అమరేందర్ రావు , తోపాటు సిబ్బంది గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు చేయడం జరిగిందని అందులో భాగంగా ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లోని గర్భిణి మహిళలు 32 మంది కి వైద్య పరీక్షలు అందించగా ఎలాంటి ఆపరేషన్ లేకుండా 26 మంది గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రి లోనే సాధారణ కాన్పులు కావడం జరిగింద న్నారు. ఆరుగురు గర్భిణీ స్త్రీలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించడం జరిగిందన్నారు.ఇలా చాలా మందికి సాధారణ కాన్పులే జరుగుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అమరేందర్ రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు రోగులకు అందుతాయన్నారు మహిళలు ప్రసవాల కోసం ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించి డబ్బులను వృథా చేసుకోవద్దని డాక్టర్ సూచించారు. అలాగేగర్భం దాల్చిన మొదటి నెల నుంచి ప్రసవం వరకు ప్రభుత్వ ఆస్పత్రిలోనే వైద్యం చేయించుకుంటే గర్భిణి పేరున ఆర్థిక సాయం కూడా అందుతుందని తెలిపారు.మండలంలో డెంగ్యూ, మలేరియా కేసులు లేవు...ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒకటి కూడా నమోదు కాలేదని డాక్టర్ అమరేందర్ రావు తెలిపారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు సంబంధించిన అన్ని రకాల వ్యాధులకు మందులు అందుబాటులో ఉన్నాయని ప్రజలందరూ ప్రాథమిక ఆరోగ్య ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోవాలని వారు కోరారు.

## బెస్ట్ సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డుకు మద్దెల దినేష్ ఎంపిక




ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మరియు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ మద్దెల్ల దినేష్ కు బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఉత్తమ సేవా సంఘం జాతీయ అవార్డు 2024 ను ఆదివారం తిరుపతిలో జరిగిన 8వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణా జాతీయ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా మద్దెల దినేష్ మాట్లాడుతూ ఇట్టి అవార్డు వల్ల నాపై సమాజానికి సేవ చేయడం కోసం మరింత బాధ్యత పెరిగిందని, సమాజానికి మా వంతుగా చేసిన సేవలను గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ, జాతీయ కమిటీకి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నానని ఆయన అన్నారు.సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలు, మరియు ప్రజా సమస్యల పైన నిరంతరం పోరాడుతామని, అదే విధంగా నిరుపేదలు, నిరాశ్రయులు, అనాథలు, అభాగ్యులకు, అన్నార్థులకు అండగా ఉంటామని మా వంతు సహాయ కార్యక్రమాలు అందిస్తామని పేర్కొన్నారు. జాతీయ అవార్డు రావడం సంతోషంగా ఉందని, దీనికి సహకరించిన రామగుండం నియోజకవర్గ ప్రజలందరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాని దినేష్ పేర్కొన్నారు.

## బీద మధ్యతరగతి ప్రజల వసతి కల్పన





ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ : నుకపల్లి డబల్ బెడ్ రూం ఇండ్ల మౌలిక వసతుల నిర్మాణ పనులను సోమవారం రోజున అధికారులు, నాయకులతో కలిసి పరిశీలించిన జగిత్యాల ఎంఎల్ఏ డా.సంజయ్ కుమార్. ఎంఎల్ఏ మాట్లాడుతూ 2008 లో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో 4 వెల ఇండ్లకు 400 మాత్రమే స్లాబ్ దశ పూర్తి అయ్యాయని 1600 ఇండ్లు బేస్మెంట్ వరకు అయ్యాయని, నేడు 4520 ఇండ్లను పూర్తి చేయటం జరిగిందని ప్రస్తుతం నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీలో మౌలిక వసతులు కరెంటు, నీళ్ల, వసతి, డ్రైనేజీ పనులను పరిశీలించడం జరిగిందని అన్నారు. అమృత్ కార్యక్రమంలో భాగంగా 36 కోట్లతో డబల్ బెడ్ రూం ఇండ్లకు తాగునీటి సౌకర్యం, 14 లక్షల లీటర్ల వాటర్ ట్యాంక్ 7 కోట్ల తో పంపు నిర్మాణం పూర్తయిందని, డ్రైనేజీ, సేప్టిక్ ట్యాంక్ నిర్మాణం కూడా త్వరలో పూర్తి చేస్తామని అన్నారు.ప్రస్తుతం నివాసముంటున్న లబ్ధిదారులకు నీటి సమస్య ఉందని సమస్య పరిష్కరించాలని అధికారులకు సూచించమన్నారు.పేదింటి సొంతింటి కల డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం అని, అతిత్వరలోనే మౌలిక సదుపాయాలు పూర్తవుతాయని అన్నారు. దాదాపుగా 25 వేల మంది భీద మధ్యతరగతి ప్రజలకు వసతి కల్పన సాకారం కాబోతుందని ఎంఎల్ఏ సంతోషం వ్యక్తం చేశారు. అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా అందజేసే భాధ్యత అధికారులదని అన్నారు. కోరిన వెంటనే నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వీప్ అడ్లూరి లక్ష్మణ్ జగిత్యాల ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సమ్మయ్య, మున్సిపల్ చైర్మన్ అడువాల లక్ష్మణ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కౌన్సిలర్ చాంద్ పాషా, ఎఈలు రాజ మల్లయ్య, శరన్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నీటి శిక్షణ కార్యక్రమం




ప్రజాపక్షం/ఖానాపూర్ : ఖానాపూర్ పట్టణంలో ఎంపీడీఓ కార్యాలయం లో సోమవారం రోజున ఎంపీడీఓ సునీత ఆధ్వర్యంలో మిషన్ భగీరథ మంచి నీటి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.తెలంగాణ ప్రభుత్వ మిషన్ భగీరథ ఆధికారులు మండలం లోని అన్ని గ్రామాల లో ఉన్న మంచి నీటి సహాయకులకు నీటి గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఎంపీడీఓ సునీత మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా ప్రతి గ్రామంలో నీరు అందించాలని గ్రామీణ ప్రాంతాలలో నీటి సమస్య రాకుండా చూడాలని,నీటిని వృధాగా చూయ్యకుండా ప్రతి ఇంటికి నీటిని వదలని నీటి సహాయకులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రత్నాకర్ రావు,మిషన్ భగీరథ అధికారులు,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,మిషన్ భగీరథ నీటి సహాయకులు పాల్గొన్నారు.

## పరిపాలన సౌలభ్యం కోసమే కార్యదర్శుల మార్పులు



ప్రజాపక్షం/ముత్తారం : జిల్లా అధికారుల ఉత్తర్వుల మేరకు పరిపాలన సౌలాభ్యం దృశ్య గ్రామపంచాయతీల కార్యదర్శులను మార్పు చేయడం తోపాటు అదనపు బాధ్యతలు అప్పగించడం జరిగిందని ఎంపీడీవో సురేష్ తెలిపారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో వారు మాట్లాడుతూముత్తారం మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులను పరిపాలన సౌలభ్యం దృశ్య గ్రామపంచాయతీలు మార్పు చేసి, అదనపు బాధ్యతలు అప్పగించినట్లు ఎంపీడీవో సురేష్ తెలిపారు. ఈ మేరకు గ్రామపంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరినట్లు వారు తెలిపారు. అడివి శ్రీరాంపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా మల్లేశ్వరి, ఓడేడు సంధ్యారాణి, పారుపల్లి రవీందర్,ముత్తారం నరేష్, మైదంబండ జైపాల్, ఖమ్మం పల్లి బద్రి కార్యదర్శి తో పాటు తదితర గ్రామాలకు గ్రామపంచాయతీ కార్యదర్శులు విధుల్లో చేరారు.

## పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలి



ప్రజాపక్షం/ముత్తారం : పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపీడీవో సురేష్ మూర్తి అన్నారు. సోమవారం ముత్తారం మండల కేంద్రంలోని పలు వీధుల్లో గ్రామపంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో ట్రాక్టర్ తో ప్రతి ఇంటింటికి తిరుగుతూ చెత్త సేకరణ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న పారిశుధ్యం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పారిశుధ్య నిర్వహణ తప్పక పాటించాలని చెత్తను తమ ఇండ్ల ముందు పడవేయకుండా ఒకచోట చెత్తను వేసి ఉంచినట్లయితే క్రమం తప్పకుండా గ్రామపంచాయతీ సిబ్బంది వారు వచ్చి ట్రాక్టర్ తో చెత్త సేకరణ చేస్తారని అన్నారు. పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన అన్నారు.

## ఇరుకు రోడ్డుతో ట్రాఫిక్ ఇబ్బందులు...

(అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు..)



ప్రజాపక్షం/ఖానాపూర్ : ఖానాపూర్ లో ఇరుకు రోడ్లలలో బస్సు,టాటా ఎసీపార్కింగ్,ఇబ్బందికి గురైన పండగ షాపింగ్ పట్టణనికి వచ్చిన ప్రజలు ఖానాపూర్ పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా మెయిన్ రోడ్ పైన వాహనాలు నిలుపుతున్న వాహన చోదకులు దసరా పండగకు మండల కేంద్రానికి చాలా గ్రామల నుండి ప్రజలు షాపింగ్ చేయడానికి వస్తు ఉంటారు.రోడ్ పైన ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలిపి ట్రాఫిక్ ఇబ్బందులకు గురిచేస్తున్న వాహన దారులతో అషౌకర్యం తప్పట్లేదు,అత్యవసరాల సమయంలో 108 వంటి వాహనం వారు ఇలా రోడ్డుకు ఇరువైపులా వాహనాలు ఉండడంతో అత్యవసర సమయాలల్లో సమయానికి చేరలేక తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నమాన్ని అది అనారోగ్యం తో ఉన్న బాధితులకు సమయానికి చేరావేయడానికి సమయం పడుతుందని వాపోతున్నారు.ఇకనైన వాహనదారులపై ట్రాఫిక్ అధికారులు సమస్య పరిష్కరించాలని ప్రజలు మోర పెట్టుకుంటున్నారు.ఇలా పండగల వేళ పిల్లలతో వచ్చి రోడ్లపైన ఇబ్బందులు పడ్తునమని మహిళలు అసౌకర్యనికి గురయమని ట్రాఫిక్ అధికారుల పైన ఆగ్రహం వక్తం చేసారు.

## బైంసా టౌన్ ఇంఛార్జీల నియామకం



ప్రజాపక్షం/బైంసా : ఉమ్మడి ఆదిలాబాద్ నిజామాబాద్ కరీంనగర్ మెదక్ పట్టభద్రుల ఎం.ఎల్.సి ఎన్నికల సంబంధించి బిజెపి బైంసా టౌన్ ఇచ్చార్ గా కపిల్ సిందే ను సహ్ ఇంచార్జ గా దిలీఫ్ బండారి నియమిస్తూ జిల్లా ఎం.ఎల్.సి ఎన్నికల ఇన్చార్ పడిపెల్లి గంగాధర్( జిల్లా ప్రధాన కార్యదర్శి) ప్రకటన విడుదల చేసారు,ఈ సందర్భంగా ఇంచార్జ సహ్ ఇంచార్జ్ లు మాట్లాడుతూ తమ పై నమ్మకం ఉంచి ఈ బాధ్యత ఆప్పగించిన జిల్లా ఇంచార్జ్ పడిపెల్లి గంగాధర్ ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్ జిల్లా అధ్యక్షులు కునింటి అంజు కుమార్ రెడ్డి బిజెపి జిల్లా నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ అసెంబ్లీలో అత్యధిక గ్రాడ్యుయేట్స్ నమోదు అయ్యి ఓటింగ్ లో పాల్గొనెల కృషి చేస్తమని తెలపండం జరిగింది.

## శ్రీ దుర్గా అమ్మవారిని దర్శించుకుని ఒడి బియ్యం సమర్పణ



**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్** : జగిత్యాల పట్టణంలో స్థానిక భక్త మార్కండేయ దేవాలయంలో సోమవారం రోజున శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ గాయత్రీ దుర్గా అమ్మవారిని దర్శించుకుని ఓడి బియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ డా. బోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు రంగు గోపాల్, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు భోగ గంగాధర్, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు ఓల్లాల గంగాధర్, సాంబారి కళావతి, గదాసు రాజేందర్, అడెపు సత్యం, గుండేటి గోపి మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## దుర్గా మండపం వద్ద మహా చండీయాగం



**ప్రజాపక్షం/ముత్తారం** : మండలంలోని ఖమ్మంపల్లి గ్రామంలో లీడర్ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత మండపం వద్ద సోమవారం శ్రీ మహా చండి యాగ హోమ పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. లీడర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హోమయాగ పూజా కార్యక్రమాలకు ప్రజలు పెద్దఎత్తున అమ్మ వారి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ దుర్గా దేవి అమ్మవార్ల విగ్రహ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ శ్రీ దుర్గా దేవి వార్ల దివ్య ఆశీస్సులు ఉండాలని శ్రీ మహా చండియాగహోమం నిర్వహించడం జరిగిందని ఆ తల్లి ఆశీస్సులతో మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని దుర్గాదేవి ఆశీస్సుల వల్ల అంతా మంచే జరుగుతుందని పేర్కొన్నారు. ఉదయం, సాయంత్రం వేళలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు..



**ప్రజాపక్షం/తానూర్** : మండలంలోని బోసి గ్రామంలో సోమవారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు,గునుగు బంతితో పాటు వివిధ రకాల పూలతో బతుకమ్మను అందంగా తయారుచేసి గ్రామ పంచాయతీ దగ్గర అందరూ గుమ్ము గుడి,గ్రామ ప్రధాన వీధుల గుండా నాట్యాలు చేస్తూ పాటలు పాడారు.అనంతరం గ్రామ సమీపాన ఉన్న పడమట బాలిలో బతుకమ్మను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో వీడిసి చైర్మన్ ఉత్తమ్ బలేరావ్,తాజా మాజీ సర్పంచ్ శివరాత్రి ఆనంద్,ప్రధాన కార్యదర్శి టక్కన్న,రాజకుమార్,గ్రామ వీడీసీ సభ్యులు,గ్రామపంచాయతీ సభ్యులు,గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు,యువకులు,మహిళాలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి** : రామగుండం నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్మిక సంఘం నేత కౌశిక్ హరి ఆయన సతీమణి కౌశిక లత అన్నారు.దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని సోమవారం రోజున పొట్యాల గ్రామంలో గంగపుత్ర సంఘం వారి ఆహ్వానం మేరకు అక్కడికి వెళ్లి చండీ యాగం హోమంలో పాల్గొన్నారు.రామగుండం నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారి జీవితాల్లో వెలుగులు విరజిమ్మాలని వారు చండీయాగ పూజలు నిర్వహించారు.ఆ అమ్మ వారి అనుగ్రహం ప్రజలపై ఉండాలని వారన్నారు. ఈ యొక్క బతుకమ్మ మరియు దసరా పండుగ వేడుకలు ఘనంగా జాగ్రత్తగా జరుపుకోవాలని కౌశిక హరి అన్నారు.ఆ గ్రామ ప్రజలు మహిళలు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌశిక ,భరత్ ,బొండ్ల అశోక్, గాలేంకి ప్రసాద్ ,నిమ్మ రాజుల రవి, దారంగుల కుమార్ ,పులి శ్రీనివాస్ ,ఒల్లెపు మల్లేష్,బోనగిరి కుమార్, యాదండ్ల అర్జున్, తదితరులు ఉన్నారు.

## ఘనంగా కుంకుమ పూజ కార్యక్రమం



**ప్రజాపక్షం /సుల్తానాబాద్** : భక్త మార్కండేయ పూసాల దేవాలయంలో దుర్గా నవరాత్రుల సందర్భంగా కుంకుమ పూజా ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది తగనంతరము అన్న ప్రసాద వితరణ జరిగినది ముత్యాల కనక భూషణం భూలక్ష్మి ల జ్ఞాపకార్థము దాత:ముత్యాల లావణ్య నగేష్ సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమము దాదాపు 450 మందికి మన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో, చైర్మన్ వలస నిలయ్య, వలస భాస్కర్, పెగడ కిషన్ పెగడ ఆంజనేయులు అడిగోప్పల లింగమూర్తి నల్ల వెంకన్న, బీకాం శంకర్, డాక్టర్ శంకరయ్య, పూసాల ప్రభాకర్, వెల్కం శ్రీనివాస్, కొండాల రమేష్, పెగడ ఆంజనేయులు, గుండేటి జగన్, జూలూరి సత్యనారాయణ, జూలూరి శ్రీనివాస్, లక్ష్మీ నారాయణ, మరియు పూసాల గ్రామ ప్రజలు పద్మశాలి కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా నవరాత్రి ఉత్సవాలు..



**ప్రజాపక్షం/భైంసా** : భైంసా పట్టణంలోని గట్టు మైసమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఉదయం 6.30 కి అభిషేకాలు 8.30 కు హారతి కార్యక్రమానికి వచ్చిన భక్తులు ఆలయ కమిటీ సభ్యులకు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.బాలాజీ సూత్రావే మాట్లాడుతూ సనాతన హిందు ధర్మరక్షణ కొరకు ప్రతి ఒక్కరు ధర్మం కోసం దేశం కోసం పనిచేయాలని అందరూ ఒక్కటే సనాతన హిందూ ధర్మం గురించి ప్రతి ఇంట్లో భగవద్గీత పారాయణము పిల్లలకు చెప్పడం దేశం కోసం ధర్మం కోసం రక్షణ కోసం ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలి అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ సంఘాలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు.



**ప్రజాపక్షం/తానూర్** : మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ 5లో పవార్ వందన బాయి,అంగన్వాడి టీచర్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, గునుగు బంతితో పాటు వివిధ రకాల పూలతో బతుకమ్మను అందంగా తయారుచేసి నాట్యాలు చేస్తూ పాటలు పాడారు.అనంతరం గ్రామ సమీపాన ఉన్న చెరువులో బతుకమ్మను నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ అనిత,శోభ బాయి,సావిత్ర,అనిత,మనిషా మహిళాలు గ్రామస్తులు,పాల్గొన్నారు.

## స్కందమాత అవతారంలో కొలువుదీరిన దుర్గామాత..



**ప్రజాపక్షం/ఖానాపూర్** : ఖానాపూర్ పట్టణంలో అంగరంగ వైభవంగా విద్యానగర్ లోని దుర్గమాత మండపం వద్ద సోమవారం రోజున స్కందమాత (దుర్గదేవి) అవతారంలో పూజలు అందుకున్నారు.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కుంకుమార్చన పూజ చేసారు.అనంతరం అమ్మవారికి మహిళలు చీర సారెలు సమర్పించారు.అనంతరం అమ్మవారి మండపం వద్ద ఎంబిబిఎస్ లో సిట్ లు సాధించిన విద్యానగర్ కు చెందిన లాపుద్య విష్ణు,చిటికెషి వర్షిణి,సంద సౌమ్య,దాసరి సాయి శృతి,పరంకుశం ప్రజ్ఞలకు విద్యానగర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు.అలాగే నూతనంగా ఖానాపూర్ పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఎస్సై రాహుల్ గైక్వాడ్ ని సన్మానించడం జరిగింది.అనంతరం మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఇందులో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి కమిటీకి విరాళం అందజేత



**ప్రజాపక్షం/రామగిరి** : రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో నెలకొలిపిన దుర్గాదేవి కమిటీకి సోమవారం తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపీవీరావు రూ 5116/ విరాళం ను కమిటీ సభ్యులకు అందించారు. ప్రత్యేక పూజలు నిర్వహించగా వారు పాల్గొన్నారు. ఓసీపీ1 లోని దుర్గ దేవి ఆలయంలో పూజలలో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పాల్గొన్నారు.పూజారులు సౌమిత్రి కృష్ణమాచార్యులు,మునిగోటి.రాజేష్ లు పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు ఉడుత శంకర్, స్థానిక నాయకులు కొప్పుల రవీందర్ రావు, సందేవేన కుమార్,ధర్మల సాయి,జక్కుల చందన్,జక్కులమహేష్,దాసరి సుమన్,కొండువేణు,సింగరవేని రవి, ముడుసు వంశీ,మని ఆర్టిస్ట్,సల్వాల.చింటూ,చెల్కల ఆదిత్య, ధర్మల అరవింద్,ఉడుత ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభావంతులైన విద్యార్థులకు తోడ్పాటు



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి** : జిల్లాలో క్రీడలకు సంబంధించి ప్రతిభావంతులైన విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన తోడ్పాటు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో ప్రతిభా వంతురాలైన ఆర్చరీ క్రీడాకారిణి జి.అర్చనకు కాంపౌండ్ బో పంపిణీ చేశారు. ముత్తారం మండలం కాసర్ల గడ్డ గ్రామానికి చెందిన కుమారి జి.అర్చన గత సంవత్సరం జరిగిన జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచి క్రీడల కోటాలో బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సంపాదించడం జరిగింది. ఈ విద్యార్థిని ఆర్చరీ తనకు కాంపౌండ్ బో కావాలని జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు చేసుకోవడం జరిగింది. విద్యార్థిని దరఖాస్తు పరిశీలించిన జిల్లా కలెక్టర్ లక్షా 25 వేల 328 రూపాయలను మంజూరు చేస్తూ విద్యార్థినికి అవసరమైన కాంపౌండ్ బో కొనుగోలు చేసి నేడు పంపిణీ చేశారు. విద్యార్థిని భవిష్యత్తులో ఆర్చరీ లో గొప్ప క్రీడాకారిణీగా ఎదగాలని, అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు తోడ్పాటు జిల్లా యంత్రాంగం తరపున అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, తదితరులు పాల్గోన్నారు.

## పెద్దపల్లి పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తా



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి** : పెద్దపల్లి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. సోమవారం రోజున పెద్దపల్లి పట్టణంలో రంగంపల్లి ప్రాంతంలోని 11వ వార్డులో టీ.ఎఫ్.ఐ.డి.సి ప్యాకేజీ 6 ద్వారా 91.50 లక్షల రూపాయల నిధులతో మరియు 8వ వార్డులో శివపురి కాలని రోడ్డు వద్ద 29 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణాలకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప , పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధే సర్కారు లక్ష్యం...



**ప్రజాపక్షం/మంథని:** రాష్ట్రంలోని మత్స్యకారుల అభివృద్ధికి పెద్దపీట వేసిన ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర మత్స్యకార చైర్మన్ మెట్టు సాయి కుమార్ అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని తమ్మిచెరువులో ఉచిత చేప పిల్లల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఉచిత చేప పిల్లల పంపిణీకి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని అన్నారు. సంవృద్దిగా వర్షాలు కురిసి చెరువులు, జలాశయాల్లోకి నీరు చేరిందని, ఈ క్రమంలోనే చేప పిల్లలను వేసి మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు పెంపొందించి వారిజీవితాల్లో వెలుగులు నింపామని అన్నారు. వ్యవసాయంతోపాటు దాని అనుబంధ రంగాలకు పెద్దపీట వేసి ఆర్థికాభివృద్ధి సాధనకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఉచిత చేప పిల్లల పంపిణీ ద్వారా మత్స్యకారుల కుటుంబాలకు జీవనోపాధి లభిస్తుందని, సంపదతో మత్స్యకారుల కుటుంబాల్లో సిరులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి చెరువులో మూడు రకాల చేప పిల్లలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమాసురేష్‌రెడ్డి, వైస్‌చైర్మన్ శ్రీపతి బానయ్య, కౌన్సిలర్‌లు కాయితి సమ్మయ్య, చొప్పకట్ల హన్మంతరావు, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, మత్స్యాకార సంఘ జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి, మంథని మత్స్య సహకార సంఘ కార్యదర్శి గుండా రాజు, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు అంకరి కుమార్, జిల్లా మత్స్యశాఖ అధికారి బాస్కర్‌తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, మత్స్యకారులు పాల్గొన్నారు.